వ్రాయించి ఇచ్చేసారు. పెళ్ళిళ్ళవగానే అన్నదమ్ములిద్దరూ ఎవరి వాటాలో వారు వుంటున్నారు. రాజేంద్ర అమ్మ, నాన్న మాత్రం అతను సర్వీసులోవుండగా కట్టుకున్న ఇంటిలో వుంటున్నారు. పెళ్ళిళ్ళయ్యాక రాజేంద్ర, సురేంద్ర ఎవరి దారి వారు చూసుకున్నారేగానీ తల్లి తండ్రిని తమతో వుండమని ఎవరూ చెప్పలేదు.

రాజేంద్రకి ఇద్దరు కొడుకులు కిరణ్, కార్తీక్. కిరణ్ సెవెంత్, కార్తీక్ ఫిఫ్త్ చదువుతున్నారు. కొత్త ఇల్లు కట్టడం మొదలెట్టిన దగ్గర్నుంచి తల్లిదండ్రులిద్దరి మధ్య ఎప్పుడూ ఇంటిని గురించిన టాపిక్ మాత్రమే ఉండడం రోజూ గమనిస్తున్నాడు కిరణ్.

ఎనిమిది నెలల్లో రాజేంద్ర ఇల్లు పూర్తయిపోయింది. గృహప్రవేశం భారీ ఎత్తున ఏర్పాటుచేసాడు. ఆఫీస్ స్టాఫ్, బంధువుల్ని, అందర్నీ ఆహ్వానించాడు. వచ్చిన వాళ్లంతా సర్వీస్‌లో వుండగానే రెండు ఇళ్ళు సంపాదించిన అతని అదృష్టాన్ని, ఇంటిని ఎంతో అందంగా కట్టించిన అతని టేస్ట్‌ని పొగుడుతూనే వున్నారు. భోజనాలయ్యాక బయల్దేరిన వారందరికీ సాదరంగా వీడ్కోలు పలికారు రాజేంద్ర దంపతులు.

ఇప్పుడు వుంటున్న ఇల్లు అద్దెకిచ్చేసి కొ ఇంట్లోకి మారిపోదామని కోరింది లక్ష్మి. అ కోరికను కాదనలేకపోయాడు. తనకీ కు కొత్త ఇల్లు అనుభవించాలనే వుంది.



...న్న మారడానికి ఒక్కొక్కటిగా సామాన్లు ...స్తుండగా కిరణ్ అతడి దగ్గరికి ...చ్చాడు. "డాడీ! నేనొక్కటి అడుగుతాను ...రా" అన్నాడు.

"ఏంటిరా అడుగు" అన్నాడు ...జేంద్ర.

"మనకి రెండిళ్లు ఎందుకు డాడీ" ...శ్నించాడు తండ్రిని.

"మీరు ఇద్దరు అన్నదమ్ములు కదరా! నీకొక ఇల్లు, తమ్ముడుకొక ఇల్లు ఉంటుందని" నవ్వుతూ చెప్పాడు రాజేంద్ర.

"మరి, మరి మూడో ఇల్లు ఎప్పుడు కడతారు?" అడిగాడు కిరణ్.

"మూడో ఇల్లా! అదెందుకురా?" మళ్ళీ నవ్వాడు రాజేంద్ర.

"మరి తాతగారు మీకు, బాబాయ్‌కి రెండిళ్ళు కట్టించి ఇచ్చి, వాళ్ళకి మరో ఇల్లు వుంది కనుక అక్కడ వుంటున్నారు. మరి మేం పెద్దయ్యాక మా ఇద్దరికి రెండిళ్ళు ఇచ్చేస్తే మరి మీరు, అమ్మ ఎక్కడుంటారు?"

సూటిగా ప్రశ్నించాడు కిరణ్. ఆ ప్రశ్నలోని వాడి రాజేంద్రకి తగలవలసిన చోటే తగిలింది. కొడుకుమాటల్లోని సత్యాన్ని జీర్ణించుకోలేక ఏమీ సమాధానం ఇవ్వలేక మౌనంగా వుండిపోయాడు.

తల్లీ, తండ్రిని పట్టించుకోకుండా తమ స్వార్థం చూసుకున్న తమ సంకుచిత స్వభావాన్ని తెలిసేటట్లు చేసాడు కిరణ్. ఈరోజు మీరు అనుసరించిన మార్గాన్నే రేపు మేము కూడా అనుసరిస్తాము సుమా! అన్న హెచ్చరిక వినబడింది కిరణ్‌మాటల్లో. తల్లిదండ్రుల యెడ పిల్లల బాధ్యత చిన్నవాడైనా చక్కగా గుర్తుచేసాడు కిరణ్. థాంక్యూ మైబోయ్ అంటూ మనసులోనే కొడుకుని అభినందించాడు రాజేంద్ర.

కొత్త ఇంట్లోకి తమతోపాటు మామ్మ, తాతగారిని కూడా తీసుకొచ్చిన రాజేంద్ర వైపు ఎంతో సంబరంగా చూసాడు కిరణ్. కిరణ్ కళ్ళలో కోటికాంతులు కనబడ్డాయి రాజేంద్రకి.


**-వై.సాయిలక్ష్మి**
45-35-14/2,
జగన్నాథపురం, అక్కయ్యపాలెం,
విశాఖపట్నం-16.


# ఫిఫ్టీ ఫిఫ్టీ

తిథి వార నక్షత్రాలేవీ తెలియడం లేద ...మా కొత్త పంచాంగం క్యాలెండరు పట్టుకురమ్మని వా... రోజులై పోరుతోంది శ్రీమతి. ఏరోజుకారోజు కొని తెద్ద...నే అనుకుంటున్నా గుర్తుండి చావడం లేదు. అందు...వేళ ఆ విషయం గట్టిగా గుర్తు పెట్టుకుని ఆఫీసు ...పోగానే అటు నుంచి అటు బజారుకెళ్ళి క్యాలండర...న్నాను. దాని మీద జాతకరత్నం, జాతకశిరోమణి శివ... సిద్ధాంతి గారిచే గుణించబడినది అని వుంది. అది చూసి ...క్ తిన్నాన్నేను. మా శివగాడు ఉన్నట్లుండి జాతకశిరోమ... ఎప్పుడైపోయాడా అనిపించింది.

మొన్నమొన్నటి వరకు కాలేజీలో ఒకే ...ంచీమీద కూర్చుని చదువుకున్నాం. మూడేళ్ళు ఉ... గవేటలో గడిపాం. నా అదృష్టం బాగుండటంతో గ్రూప్... రాయగానే నన్ను ఉద్యోగం వరించింది. వాడు మ... ం ఇంకా నిరుద్యోగ పర్వంలోనే ఉన్నాడు. మరి జా... శాస్త్రాన్ని ఎప్పుడు అభ్యసించాడో నా ఊహకు అందడం ...దు.

ఆలోచిస్తూ మెదడు పాడుచేసుకునే బ... వాడినే అడిగేస్తే పోలా అనిపించింది. మరునాడే వాడి...కెళ్ళాను. ఇప్పుడు వాడి గెటప్ కూడా మారిపోయిం... ప్యాంటు షర్టుకు బదులు పంచె లాల్చీ, మెడలో రుద్రాక్షలు. చెవులకు పోగులు, నుదుట కుంకుమ బొట్టు అచ్చంగా శాస్త్రులవారి మల్లె కనిపిస్తున్నాడు. నన్ను చూడగానే ఆప్యాయంగా పలకరించి లోపలకు తీసుకెళ్ళాడు.



"ఔనూ, నిన్నటి దాకా కెమిస్ట్రీ, ఫిజిక్సూ చదివిన వాడివి ఒక్కసారిగా ఎస్ట్రాలజిస్ట్ ఎలా అయిపోయావురా?" అని అడిగాను.

అందుకు వాడు చిరునవ్వు నవ్వుతూ "ఏం అవకూడదా?" అంటూ ఎదురు ప్రశ్న వేసాడు.

"అది కాదు నా ఉద్దేశం. దేనికైనా కొంత సమయం పడుతుంది కదా మరి నువ్వు ఇప్పటికిప్పుడు జాతక శిరోమణి ఎలా అయిపోయావా అని"

"నువ్వు నా ఆప్తమిత్రుడివి గనుక చెప్తున్నాను. ఎవరితో అనకు సుమా! పంచాంగకర్తలు రాసిన పంచాంగాలలోని తిథుల వేళల్లో పది పదిహేను నిమిషాలు అటు ఇటుగా మార్చేసి నా పేరున ప్రింటు చెయ్యమన్నాను నాకు పరిచయమున్న ప్రెస్‌వాణ్ణి. అంతే, అవి హాట్‌కేకుల్లా అమ్ముడైపోతున్నాయి." చేస్తున్న పనిని దాచకుండా చెప్పేసాడు శివుడు.

"అది సరే, నీ దగ్గరకెవరైనా వచ్చి పెళ్ళి ముహూర్తాలు పెట్టమని గాని, జాతకం రాసిపెట్టమనిగాని అడిగితే ఏం చేస్తావప్పుడు? నీ బండారం బయటపడిపోదూ!"

"ఆ బెంగేమీ నీక్కర్లేదు. వధూవరుల వివరాలు నోట్ చేసుకుని వారం రోజుల తర్వాత రమ్మంటాను. ఈలోగా ఏ సిద్ధాంతి చేతో జాతక చక్రం గీయించేసి నా లెటర్ పాడ్ మీద దానిని కాపీ చేసి వచ్చిన వ్యక్తికి ఇచ్చేస్తాను. ఇక్కడ వంద తీసుకుంటాను, అక్కడ యాభై పారేస్తాను. నాకు అతడికి ఫిఫ్టీ ఫిఫ్టీ..దట్సాల్. మరి నేనూ బ్రతకాలా? కోటి విద్యలు కూటి కొరకే అని వూరికే అన్నారా పెద్దలు" అంటూ అసలు రహస్యాన్ని బహిర్గతం చేసాడు శివుడు.


**-దూరి వెంకటరావు**
25-10-30, దాసన్నపేట,
విజయనగరం-535002.